భారతదేశ అత్యున్నత న్యాయస్థానము
సివిల్ అప్పీలేట్ అధికారపరిధి
సివిల్ అప్పీలు నెంబరు.8562/2014
(+ సి.ఎ. నెంబరు. 8563/2014)

జి. ఇందిరా ... అప్పీలుదారుడు

వర్సెస్

త్రిపురనేని సుధ మరియు ఇతరులు ... ప్రతివాదులు.

**ఉత్తర్వు**

లెర్నడ్ న్యాయవాదుల వాదనలను విన్నాము. అప్పీలుకు దారి తీసిన వాస్తవాలు ఏ మనగా,2002 వ సంవత్సరంలో ల్యాండ్ రెవెన్యూ కోర్టులో ప్రతివాదుల సంఖ్య 1 నుండి 5 వరకు చట్ట రీత్యా చర్యలను ప్రారంభించినారని క్లుప్తంగా సూచిస్తుంది. ఇది ఎల్.జి.సి.నెం.43/2002 గా నమోదు కాబడినది. స్పెషల్ కోర్టు ప్రతివాదుల సంఖ్య 1 నుండి 5 వరకు దాఖలు చేసిన దరఖాస్తును అనుమతిస్తూ, మరియు అప్పీలుదారులను భూ ఆక్రమణ దారులను సెక్షన్ (2డి) మరియు 2(ఇ) క్రింద ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ (నిషేధ) చట్టం క్రింద తేదీ.6-7-2006 న ఉత్తర్వులను జారీ చేసినది. కె.చంద్రయ్య రక్షిత అద్దెదారు కాదని , అతనికి ఎటువంటి చట్టపరమైన హక్కులు లేవని ఇది గుర్తించినది. సవాలు చేసిన స్పెషల్ కోర్టు ఉత్తర్వును , హైకోర్టు ప్రత్యర్థుల వాదనలను పరిగణలోనికి తీసుకొని హైకోర్టు పిటిషన్ ను కొట్టివేసినది.

ప్రతికూల స్వాధీన అంశముపై స్పెషల్ కోర్టు మరియు హైకోర్టు పరిగణలోనికి తీసుకొనలేదని సమర్పించినారు.

ప్రతివాదుల తరపున హాజరైన లెర్నడ్ న్యాయవాది అప్పీలుదారులకు ప్రతికూల స్వాధీన ప్రశ్నను లేవనేత్తడానికి అర్హత లేదని సమర్పించెను. సాక్ష్యాధారాల ఆధారంగా రికార్డు చేయబడిన కె.చంద్రయ్య రక్షిత అద్దెదారు కాదని మరియు అతని విక్రేతలు కె.ఇందిరాబాయి మరియు యన్.నరసింహారెడ్డి కూడా యజమానులుగా నిరూపించబడలేదు. అందువల్ల స్పెషల్ కోర్టులో మరియు హైకోర్టులో రికార్డు చేయబడిన సాక్ష్యాల ఆధారంగా అప్పీలు సఫలము కాలేదు.

మా యొక్క అభిప్రాయములో ప్రతికూల స్వాధీనానికి సంబంధించిన అభ్యర్ధన , ప్రత్యుత్తరంలో లేవనెత్తినప్పటికి , స్పెషల్ కోర్టు ముందు , హై కోర్టు ముందు ఒత్తిడి చేయలేదు. మొదటిసారిగా ఈ

కోర్టులో చట్టపరమైన మార్పు యొక్క ప్రతిపాదికన అప్పీలుదారులకు ఇది లేవనేత్తడానికి వీలులేదు. ఎందుకంటే అప్పీలుదారులు దీనిని క్రింది కోర్టులో నొక్కి చెప్పుటలో విఫలమైనారు. సంబంధిత సమయంలో ఉన్న నిర్ణయము అటువంటి చట్టరీత్యా తీసుకొనే చర్యలతో దానిని పెంచకుండా నివారించబడ్డాయి. ఏదేమైనా స్పెషల్ కోర్టు , హైకోర్టు ఇచ్చిన నిర్ణయం తరువాత , అటువంటి అభ్యర్ధనను ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు , అలాగే ఈ కోర్టు ద్వారా పరిశీలించవచ్చని తెలిపింది , మా అభిప్రాయము ప్రకారముఅప్పీలుదారు అభ్యర్ధనను మొదటిసారి నొక్కిచెప్పడానికి , ఈ కోర్టు అనుమతించడానికి ఇది భూమిక కాదు. ఇది స్పెషల్ కోర్టు ముందు అలాగే హైకోర్టు సమక్షంలో అభ్యర్ధనను నొక్కి చెప్పినట్లు ఏ రికార్డులో లేదు మరియు కోర్టులు దీనిని నిర్ణయించలేదు. వాస్తవంగా అటువంటి అభ్యర్ధన గురించి ఎటువంటి వివాదము ప్రస్తావించబడలేదు. అందువల్ల దీనిని స్పెషల్ కోర్టు ముందుగాని , హైకోర్టు సమక్షంలో గాని ఒత్తిడి చేయలేదు. పైన పేర్కొన్న పరిస్థితులలో , ఈ కోర్టులో అప్పీలుదారుని అభ్యర్ధనను రేకెత్తించడానికి మేము అనుమతించము.

కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా ప్రేరేపించబడిన ఆదేశాలలో జోక్యము చేసుకోవడానికి మాకు ఎటువంటి ఆధారము లేదు. ఆ ప్రకారంగా ఈ అప్పీళ్లను కొట్టివేయడమైనది.

ఇంప్లిడ్ మెంట్ దరఖాస్తును దాఖలు చేసిన వ్యక్తి చట్టానికి అనుగుణంగా అతనికి చట్టప్రకారం అందుబాటులో ఉన్న తగిన ఉపశమనము పొందవచ్చును.

అరుణ్ మిశ్రా

న్యాయమూర్తి

మోహన్ యం.శాంతనగౌడర్

న్యాయమూర్తి

న్యూఢిల్లీ;
ఆగష్టు 03,2017.

**గమనిక :–** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్ధం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.